కాని "వన సీమలలో" జంతువులు జీవకాలం, ప్రకృతి పరిధిలోనికైనా వెడదవచ్చును. ఇందులోని జంతువుల జీవితాలు ఎక్కడైనా కొన్ని తేడాలతో వాతావరణం అనుసరించి ఒక తీరులో వుండవచ్చును

మహారణ్యం-ప్రకృతి యావత్తూ అందులో తీసమై తన మార్పులను ప్రవేశపెట్టి జీవితాలంపై ప్రభావాన్ని వేయడం, జంతువులు జీవకడంతోసం పర్పరుకున్న అలవాట్లు రూపొందించుకున్న నియమాలు, ఆహారంకోసం ఒక జంతువు మరో జంతువును నిలువునా చీరేయ్యడం, (మనుష్యులలో నిలువునా చీరడం వుండదు కాని జీవితాంతం ఒకర్కొకరు మెల్లిమెల్లిగా చీరుకోడం వుంది) మనిషి అడవులపైపడి వేట పరదాకోసం, జంతువులకోసం తన తుపాకిని పేల్చి వనసీమలలో భయంకర వాతావరణాన్ని సృష్టించడం, జంతువులు మనుష్యుల స్నేహం కోరుకోవడం.

(కాని మనుష్యులు స్వార్థంతోసంబంధమే వాటిపోరాడారు.) అయినా మనుష్యులు వాటిప్రాణాల్ని నిలువునా తీసెయ్యడం, జంతువులు "జీవిత సంఘర్షణ"లో నిలదొక్కుకోడం.... ఇవన్నీ అలా అలా కళ్ళముందు లేళ్ళ జీవితాలపై కథలల్లి, హృదయాన్ని తాగుగా చూపి "వనసీమలలోని మరో ప్రపంచంలోకి తీసుకవెళ్లినట్లు అందమైన "జెంచి" పుస్తకంతో మొదలై అమ్మవెనుక ఆడపులిగాలించి, "ఫలిత"ను ప్రేమించి, చావును తప్పించుకొని చివరకి తోడిపిల్లల్ని కని గర్భిణి అైన "జెంచి"వయస్సుతోపాటు పాఠకుడు కూడా పెరుగుతాడు.

ఎంతో ఔత్సుక్యాన్ని రేకెత్తిస్తూవుండే ఈనవలను పెద్దవాళ్ళు ప్రశంసించి పిల్లలు తప్పకుండా చదవాలని ఇంకా చెప్పనక్కర్లేదు

అమెరికాలో వియత్నాం యుద్ధ అనుకూల ప్రతి కూల ప్రదర్శనలు

వాషింగ్టన్, మార్చి 27

అమెరికా అధ్యక్షుని భవనము వైట్‌హౌస్ ఎదుట కన్న 200 మంది వియత్నాములో అమెరికాయుద్ధాన్ని నిరసిస్తూ విన్యాసాలు జరిపారు. జాయింగ్ అవ్ ది అమెరికన్ సైనికులని పిలిపించుకొంది, యుద్ధము కాదు ప్రేమించండి అనే నినాదాల అట్టలను వీరు ప్రదర్శించారు.

భవనానికి మరో పక్క ఈ ప్రదర్శకులకు వ్యతిరేకముగా యుద్ధానుకూలంగా నినాదాలుచేస్తూ స్వాస్తికా బ్యానర్‌తో అమెరికన్ నాజీపార్టీ వారుకూడా ప్రదర్శనము జరిపారు.

ఈరెండు వర్గాలను పోలీసులు కట్టుదిట్టముగా కాపలాకావినా నాజీ పార్టీకి చెందిన వ్యక్తి యుద్ధప్రతికూల వర్గాలవద్దనుండి వియత్‌కాంగ్ పతాకాన్ని లాక్కొని కాల్చేశాడు.

వియత్నాములో యుద్ధాన్ని నిలిపివేయాలనే ఉద్యమాన్ని నడుపుతున్న అమెరికన్ జాతీయ సమన్వయ సంఘం ఈవారాంతములో యుద్ధ ప్రతికూల ప్రదర్శనాలను ఏర్పాటు చేసింది.

విశ్వవిద్యాలయాల సవరణ చట్టానికి సవరణ బిల్లు

శాసన మండలిలో ప్రతిపాదన

హైదరాబాదు, మార్చి 27

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల సవరణ చట్టములో తీవ్రవిమర్శలకు గురయిన భాగాలను సవరిస్తూ ప్రభుత్వము నిన్న శాసనమండలిలో సవరణ బిల్లును ప్రతిపాదించింది

విద్యా విధానాల విషయంలో విశ్వవిద్యాలయాలకు సూచనలు చేయగల అధికారాన్ని ప్రభుత్వానికి ఇస్తున్న భాగాలను తొలగించారు ఈ భాగము విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని హరిస్తున్నాయని అంతర్విశ్వవిద్యాలయాల సంఘం, కేంద్ర ప్రభుత్వవిద్యామంత్రిత్వశాఖ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం తీవ్రంగా విమర్శించాయి.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నియామకంలో గవర్నరుకున్న హక్కును తొలగించే క్లాజు మాత్రము యథాతథంగానే ఉంచారు. ఈక్లాజుపట్ల కూడా పై సంస్థల వారు తీవ్రముగా వ్యతిరేకించారు.

ఆంధ్ర కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు పరిస్థితిని నియమితపరచే అధికారమిచ్చే క్లాజులను చట్టం నుండి తొలగించారు.

విద్యా విషయాలలో విశ్వవిద్యాలయాలకు సూచనలిచ్చే అధికారాన్ని ప్రభుత్వం వదలుకోవటాన్ని కొందరు సభ్యులు ఆమోదించారు మరికొందరు వ్యతిరేకించారు ఆంధ్ర కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు నియమిత పరచే అధికారం ప్రభుత్వం వదలుకోవటాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించారు. అన్ని కళాశాలల్లోనూ ఒకే విధమైన సర్వీసు నిబంధనలు పాటించేట్లు చూచుటకు ప్రభుత్వానికి అధికారము ఉండాలని సభ్యులు సూచించారు.

....

చైనాలో "వ్యక్తి ఆరాధన"

కొత్తవారిని ఎన్నుకోటంలో అంతర్మథనం

న్యూఢిల్లీ, మార్చి 27

చైనా నాయకులు వ్యక్తి ఆరాధనకుగాను కొత్త పేర్లను పైకిలాగారు, ఛియావో యూ లూ అనే వ్యక్తికిని వీరు కొత్తగా జాతీయ వీరుడన్నారు.

ఇందులో ఆతర్యంఉంది ఇంతకు ముందు వీరులుగా పరిగనించబడినవారు కార్మిక కుటుంబాలకుచెందినవారు కావడమేకాకుండా, ప్రజలకూ ప్రజా విముక్తి సైన్యానికి ఆదర్శప్రాయులని అనుకోటమువరిగింది. పార్టీలో ఉన్నత పదవులలో వున్నవారికి ఆదర్శప్రాయునిగా ఛియావో యూ-లూను నిర్ణయించారు.

ఛియావోను ఆదర్శప్రాయునిగా ఎన్నుకోవడం హటాత్తుగాఎంచగ లేదు చైనా ప్రభుత్వ నిర్వహణ యంత్రాంగం జాప్యం సమస్య యెంతో తీవ్రం కావడంతో ఆ సమస్య ఏవిధంగా పరిష్కరించేందుకు పెకింగు పాలకులు పెద్ద పెట్టున ఒక ఉద్యమాన్ని ప్రారంభించవలసివచ్చింది. యీ ప్రచారము ఉద్యమము ప్రారంభించడముతో పెకింగు తనలోని లోటుపాటులను బహిరంగపరచుకుందని, చైనా వ్యవహార నిపుణులు భావిస్తున్నారు.

ఛియావోను ఆదర్శప్రాయునిగా ఎన్నుకోవడం హటాత్తుగాఎంచగ లేదు చైనా ప్రభుత్వ నిర్వహణ యంత్రాంగం జాప్యం సమస్య యెంతో తీవ్రం కావడంతో ఆ సమస్య ఏవిధంగా పరిష్కరించేందుకు పెకింగు పాలకులు పెద్ద పెట్టున ఒక ఉద్యమాన్ని ప్రారంభించవలసివచ్చింది. యీ ప్రచారము ఉద్యమము ప్రారంభించడముతో పెకింగు తనలోని లోటుపాటులను బహిరంగపరచుకుందని, చైనా వ్యవహార నిపుణులు భావిస్తున్నారు.

'గాంధి సిద్ధాంతాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోండి'

కార్యకర్తలకు వినోబా విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 27

జంషెడ్‌పూరులో వినోబా భావే రంపద్ద జరిగిన సర్వోదయ కార్యకర్తలసమావేశంలో మాట్లాడుతూ వినోబా క్రింది విజ్ఞప్తి కావించారు.

"గ్రామదానోద్యమం అనుకున్నంత శీఘ్రంగా జరుగక పోవుటకు మన కార్యకర్తల అధ్యయనలోపం కూడా ఒక ముఖ్య కారణం గ్రామదానోద్యమాన్ని గురించి మన కార్యకర్తలు క్షుణ్ణంగా తెలుసుకొనుటకు ప్రయత్నించడం లేదు.

మన సర్వోదయ సాహిత్యప్రచారకులు ముందు సర్వోదయ గ్రంథాలను చదవడం అవసరం. హోటలు వాళ్ళను చూడండి. రకరకాల తినుబండారాలు తయారుచేసి వచ్చిన వారికి డబ్బులు తీసుకొని అందజేస్తూ ఉంటారు. వారు మాత్రం ఆ పదార్థాల్ని తినరు. తమకోసం విడిగా వంట తయారు చేయించుకుంటారు. అదే విధంగా మనసాహిత్య ప్రచారకులు కూడా ఇతరులకు సాహిత్యం అందజేస్తామే కాని మేము మా

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో హరిజన్ సభ్యుడు

ఢిల్లీ, మార్చి 27 (యు. పి. యస్)

హరిజనాభివృద్ధి ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ ఉద్యోగాలలో హరిజనులకు న్యాయము చేకూర్చుటానికిగాను పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో హరిజన సభ్యులొకరిని నియమించటానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

12వ సంయుక్త వారం

సంగీతం ఎస్. రాజేశ్వరరావు

దా: ఎన్. టి. రామారావు, భానుమతి, గుమ్మడి, అంజలీదేవి, జమున, శాంతారావు, హరనాథ్, బాలసుబ్రహ్మణ్యం, ఎల్. విజయలక్ష్మి, సత్యనారాయణ రెడ్డి, ముక్కామల.

స్యాటిలైట్ అ. ఇ. లి

హైదరాబాద్ పికింగ్ దాబాద్

రోజూ 3 ఆటలు. 2-15, 6-00, 9-30

15వ సంయుక్త వారం

రీడల్ - హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30

రాహుల్ - ముషీరాబాద్

ఆటలు: 5-45, 9-30

ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

7వ సంయుక్త వారం

శ్రవణానందకరమైన సంగీతంగలచిత్రం

దర్శనస్: ఏ రాత్ ఫిర్ న ఆయేగి

(పతివ్రతలకు మాత్రమే)

దా: సుష్మిరాజ్, పద్మిణీఅయ్యంగార్, శ్రీకాంతకుమార్, ముంతాజ్, సుధుమతి, హెలెన్.

దర్శకత్వం: బిమల్ సంగీతం: ఒ.పి. నయ్యర్

జమ్‌బుద్ మహల్ (పరేడ్‌గ్రౌండ్స్) హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

మరియు

మోహన్ నిజామాబాద్ మార్కండేయ వరంగల్

మెజిస్టిక్ - బాల్నా

తదుపరి మార్పు:

హనుమాన్ - రాజ్‌కుమార్

-ఆగస్ట్ పిక్చర్స్ రిలీజ్



హైదరాబాద్-ఎ

మంగళవారం మార్చి 29

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ: 6-30 వందేమాతరం, వార్తలు వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే) 6-55 మా కిముత్తావ కి, 7-00 తె-వా, 7-15 ప్రాంతీయ (విజయవాడ నుండి రిలే) 7-30 గానసుధ 7-45 ఎస్. ఎ. మహబూబ్ కిరణ్: ఖయాల్, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము 8-30 విజయవాడ వలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 అం-వా, 1-40 హిం-వా. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన. 2-01 సంగీతం, 2-10 ఉ-వా. 2-20 అమీర్ ఖాన్, 2-30 ప్రసార సమాప్తి.

సా: 5.30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 వస్తుతాంశం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 దీక్ష, (విజయవాడ నుండి రిలే), 7-35 ముఖ్య ప్రకటనలు, 7-30 రేడియో వార్తావాహిని. 7-45 పరకట్నాలు సంగీతం, 7-55 విరామ సంగీతము. 8-00 మీరుకోరిన పాటలు, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 ఎస్ ఎ. సుబ్బరాజ్: ఖయాల్, 8-50 పార్లమెంటులో, 8-55 వస్తుతాంశం. 9-00 అం-వా. 9-15 ఉ-వా. 9-30 రేడియో నాటక సప్తాహము (విజయవాడనుండి రిలే), 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, రేపటి కార్యక్రమ, అవగాహన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోహెర్జ్)

(హైదరాబాద్ స్టేషను)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె. 7-45 ప్రసారసమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

హైదరాబాదు మాత్రమే)

మ: 12-30 హైదరాబాదుఎవలె, 2-00 వాద్య సంగీతం, 2-30 ప్రసార సమాప్తి

60 . మీ (4990 కిలోహెర్జ్)

సా: 5-00 హైదరాబాద్ ఎ వలె, 6-00 తె-వా 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 గానసుధ, 8-50 హైదరాబాదు ఎ వలె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాదు ఎవలె, 10-35 వాతావరణ సూచన. రేపటి కార్యక్రమ, అవగాహన, ప్రసారసమాప్తి.

జయవాడ

857.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ: 6-30 వందేమాతరం, సుప్రభాతము ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా. 7-15 ప్రాంతీయ. 7-30 సంగీత శిక్షణ, 7-45 ప్రకటనలు, 7-50 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 7-45 చిత్రతరంగిణి, 8-00 ఉత్తమ కథలలోపల, 8-15 హిం-వా, 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 విరామసంగీతం, 8.55 వస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఫీచర్, 9.30 నాటకసప్తాహం నందనార్ నాటక రచన పువ్వాడ వేమగిరిరావు, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, అవగాహన. ప్రసారసమాప్తి.

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్: 74815

ప్రతిరోజు ఉ: 10-30 గం॥

"వాల్మీకి"

దా: ఎన్. టి. రామారావు, రాజసులోచన.

రేట్లు: 50 పై. రు. 1/-, రు. 1.40 మరియు 1-80.

నేటి రాత్రి నేటి రాత్రి

చాముండీ పిక్చర్స్ సమర్పించు:

భక్త కనకదాసు

శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం

(తెలుగు)

భారతాధ్యక్షుని బహుమతి పొందిన చిత్రం.

దా: కృష్ణకుమారి, రాజ్‌కుమార్, ఉదయకుమార్, రీటా.

నిర్మాత: డి. సదానందం దర్శకత్వం: వై. ఆర్. స్వామి సంగీతం: యం. రంగారావు

కమల్ - హైదరాబాద్ మినర్వా - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-30, 9-30

-శ్రీ శ్రీనివాస ఫిలిమ్ రిలీజ్

సిద్ధిపేట లలిత కళాసమితి నిర్వహించిన చిత్రకళాప్రదర్శనం: ఎడమనుంచి కుడికి:- శ్రీ కె. సర్వారెడ్డి, శ్రీ భూపాల్ రావ్ (ఆర్. డి. వో) శ్రీ యస్. యస్. రాజారావు (జిల్లా కలెక్టర్), శ్రీ కె. రాజయ్య (సముఖచిత్రకారులు) ప్రధానఅతిథులు శ్రీ ఎల్. యస్. గుప్త, శ్రీ పంతోష్ వారాయణ.

సిద్ధిపేటలో యువచిత్రకారుల కళా ప్రదర్శనం

రాష్ట్రప్రజాకళాశాఖ కార్యదర్శి శ్రీ యల్. యస్. గుప్త ప్రారంభోత్సవం

(గోలకొండపత్రిక విలేకరి)

సిద్ధిపేట, మార్చి 27

సిద్ధిపేట లలితకళాసమితిలో ఆంధ్రప్రదేశ్ కాలజ, మరియు యువచిత్రకారుల మూడవ చిత్రకళాప్రదర్శనం ఏర్పాటుచేయబడినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వప్రజాకళా శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్తగారు దీపప్రజ్వలనతో ప్రదర్శనమును ప్రారంభించిరి. మెదక్ జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎస్. జయరావుగారు సభాధ్యక్షత వహించారు.

లలిత కళాసమితిప్రధానులు శ్రీ కె. రాజయ్యగారు సమితిసభ్యులను పరిచయము కావించారు, ప్రదర్శనోపన్యాసము శ్రీ వి. రామచంద్రరావుగారు ప్రధానఅతిథులకు పూలమాలలు సమర్పించారు, అనంతరము శ్రీ ఎల్. ఎస్. గుప్తగారు ప్రదర్శనమును ప్రారంభించారు.

లలితకళాసమితి అధ్యక్షులు ప్రముఖ చిత్రకారులు శ్రీ కె. రాజయ్యగారు ముఖ్యఅతిథులకు స్వాగతము పలుకుతూ నేడు ఆధునిక చిత్రకళా ప్రత్యేకస్థానమును వలంకరించిందని వివిధశైలులలో చిత్రీకరించుచున్న దళలో కాలజ మరియు యువచిత్రకారులకు తగిన ప్రోత్సాహము కలుగజేసి తద్వారా కళా నైపుణ్యమురితులను ప్రజలకు అందజేయుట సమితిముఖ్యోద్దేశ్యమని అన్నారు. ఆ ప్రయత్నములో ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడిమి చేయుచున్న సహాయ సహకారములకు ధన్యవాదములు తెలుపుచు ఇకముందుకూడ ఇతోధిక సహాయము చేయవలసిన అవసరమెంతయిన కలదని శ్రీ కె. రాజయ్యగారు తెలిపారు

సమితిపక్షమున సభాధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. జయరావుగారు తమ అధ్యక్షోపన్యాసం రాష్ట్రము మొత్తములో సిద్ధిపేటలో నే ప్రప్రథమముగా అర్టుగ్యాలరీని కల్పించగలమని సన్నాహించారు, తదుపరి పురస్కారాల సంఘసభాధ్యక్షులు శ్రీ కె. అయ్యగుప్త శ్రీ రాజయ్యగారి చిత్ర సంచయ ప్రదర్శనకు మరియు అర్టుగ్యాలరీ నిర్మాణమునకు సహాయ సహకారముల నిచ్చెదమని హామీ ఇచ్చారు.

ఈ సందర్భములో శ్రీ ఎస్. అన్నా దారి ఏకపాత్రాభినయమునేసి సభికులను ఆనందపరచారు, శ్రీ కె. సర్వారెడ్డిగారు వందన సమర్పణచేశారు.

వీడీ పనివారిలో టి. బి.

వాగపూర్, మార్చి 27 (యు. పి. యస్.)

మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలోని భండారా జిల్లా వీడీపరిశ్రమలో ప్రస్తుతమిది మందిలో ఒకరు టి. బి. వ్యాధితో బాధపడుతున్నట్లు ఇటీవల జరిపిన పరీక్షలవలు వెల్లడించాయి.

గోండియాలోని టి. బి. హాస్పటల్ సహకారంతో, వాగపూర్‌లోని టి బి నిరోధ శిక్షణ కేంద్రంవారు భండారా జిల్లాలో మరియేదర్ వీడీ పరిశ్రమలో పనిచేస్తున్న 8000మంది వీడీ పనివారిని పరీక్షించి పైవిషయం తేల్చారు- ఇందు నిమిత్తం భారత ప్రభుత్వం ఆర్థికసహాయం వారికి పోక మొబైల్ ఎక్స్‌రే యూనిట్‌ను అందజేసింది.

గుజరాత్‌లో స్కూటర్ల ఉత్పత్తి

అహ్మదాబాదు, మార్చి 27 (యు- పి- యస్-)

రాజ్‌కోట్‌లోని ఇండో ఆఫ్రికా ఆటో ఇండస్ట్రీస్ వారు స్కూటర్లను నిర్మించేందుకు కావలసిన అమోదాన్ని భారత ప్రభుత్వంనుంచి పొందారని రూఢిగా తెలుస్తున్నది.

కేవలం దేశవాళీ విడిభాగాలనే ఉపయోగించి ఏడు వేలదాకా స్కూటర్లను నిర్మించగలరని ఈకర్మాగారంవుంచి అయితే వచ్చే స్కూటర్ ఖరీదు 1600 రూపాయలకు మించదని తెలుస్తున్నది

కారిబెట్: విజయవిద్యాంమదు, 8 00 అం-వా. 8-15 హిం-వా, 8-30 తె. రాజమండి, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి రిలే). 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతము, 6-00 అం-వా. 6-05 వాద్యబృందము, 6-15 ప్రాంతీ వార్తలు, 6-25 వస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి (హైదరాబాదు నుండి రిలే), 7-00 తె-వా, 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 7-45 చిత్రతరంగిణి, 8-00 ఉత్తమ కథలలోపల, 8-15 హిం-వా, 8-30 ఢిల్లీనుండి,రిలే 8-45 విరామసంగీతం, 8.55 వస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఫీచర్, 9.30 నాటకసప్తాహం నందనార్ నాటక రచన పువ్వాడ వేమగిరిరావు, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, అవగాహన. ప్రసారసమాప్తి.

భారతజాతి పురోభివృద్ధికి ఆంగ్లభాషా బోధన అనివార్యం

ఆంగ్లభాషా బోధన కేంద్ర సంస్థ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఉపరాష్ట్రపతి వివరణ

హైదరాబాదు మార్చి 27

నూరేళ్లలో ఆంగ్లభాషా బోధన గురించి, మన జాతీయ జీవితంలోనూ, మనవిద్యా కార్యక్రమాల్లోనూ ఆంగ్ల భాషయొక్క స్థానం గురించీ, ప్రాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ జీవనరోపవాదాలు చెలరేగినా మనీ, తర్జన భర్జనలు సర్వసాధారణముగా ఉదేశానికి దారితీయడం తత్ఫలితముగా సరళమైన అభిప్రాయానికి రాకపోవడము సహజమనీ, ఆంగ్లభాషను బోధనా భాషగా పాడుచేయడం అతివిలువైన ఆధునిక యూరపియన్ భాషగా భారతీయ విద్యార్థులు దానిని నేర్చుకోవలసిన అవసరాన్ని, విడివిడిగా పరిశీలించగల దృక్పథాన్ని అలవరచుకోకపోతే ఈ సమస్య మరింత జటిలంగా కాయగలదని రాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్, నేడిక్కడ ఆంగ్లభాషా బోధనా కేంద్ర సంస్థ నూతన భవనాలకు ప్రారంభోత్సవ చేస్తూ ఉద్ఘాటించారు.

ఆంగ్లభాషపట్ల మనదేశములో గల అభిప్రాయాలను గురించి, ప్రస్తావిస్తూ దేశములో ఆంగ్లభాషా బోధన గురించి, మన జాతీయ జీవితంలో, మన విద్యాకార్యక్రమాలలో ఆంగ్ల భాష యొక్క స్థానాన్నిగురించి దేశానికి స్వాతంత్ర్యం వచ్చినతరువాత జీవమైన వాదోపవాదాలు చెలరేగాయనీ, వాదోపవాదాలు సర్వసాధారణముగా ఉదేశానికి దారితీస్తాయనీ: ఉదేశమునకు విషయాన్ని గురించి సవ్యమైన అభిప్రాయం ఏర్పరచుకోవలసిన ఆవశ్యకతనుగురించి, తర్జన భర్జనలు సర్వసాధారణముగా ఉదేశానికి దారితీయడం తత్ఫలితముగా సరళమైన అభిప్రాయానికి రాకపోవడము సహజమనీ, ఆంగ్లభాషను బోధనా భాషగా పాడుచేయడం,

శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి

(గోలకొండ పత్రిక ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాదు జిల్లాలో ఉన్న చౌటుపల్లి గ్రామములో 10-11-1898లో శ్రీ హన్మంతరెడ్డి జన్మించారు.

నిజామాబాదు జిల్లాలో రాజకీయ చైతన్యమును పురికొల్పి తగు విధముగా ప్రచారమునేసి త్యాగాలనుచేసి వందలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జిల్లా విద్యాశాఖద్వారా శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డిగారికి ఎకైస్లెన్సీ రూరల్ మంత్రి శ్రీ యస్. ఆర్. అప్పారావు అధ్యక్షతన సన్మానము జరిగినది, జిల్లాలోని తాలూకా సంఘ కాంగ్రెసు సంస్థలు జిల్లాపరిషత్ బహుకార వ్యాపార, విద్యాసంస్థలు ఘనముగా సన్మానము చేశాయి. ప్రభుత్వము ఒక వందరూపాయలు ఎవార్డుగా ఇచ్చినది. శ్రీమతిపద్మాక్షమ్మగారు చేసిన వారికి ప్రభుత్వము గుర్తించుట హర్షించదగ్గ విషయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి వారివూర, త్రిపురకాంగ్రెసు సభలలో పాల్గొని ఆక్కడి సందేశములు నిజామాబాద్ జిల్లాలో ప్రచారముచేసి పంచదశము కలుగజేసినారు. హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు నడిపిన ఉద్యమాలలో పాల్గొని పదుపాలుగు మానములు కారాగార శిక్ష అనుభవించారు.

1928వ సంవత్సరము నిరంతరముగా ఖద్దరు వస్త్రధారులై ఖద్దరు ప్రచారము చేసినారు. గ్రామాలకు వెళ్ళి స్వాతంత్ర్య ప్రచారము సాగించినారు.

అధిక విద్యావంతులు కాకుండా విద్య లేనిమానవులకు స్వరాజ్యమును కొనవిధ అభివృద్ధికి కంకణము కట్టుకొని అర్మూరులో ఉన్నత పాఠశాల భవనమునకు 80 వేలు చందాలుగా పోగుచేసినారు. నిజామాబాదులో కాలేజి స్థాపనకు పడుముఖ్యకొని తిరిగినవారు. ఆంధ్రప్రదేశ్‌లో మొదట నిజామాబాదు జిల్లాపరిషత్తు భవనమును నిర్మించిన ఘనత వీరికి దక్కినది. జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా ఉండి ఆదర్శప్రాయముగా నిరహంకారి తరువాత వచ్చు అధ్యక్షులకు మార్గదర్శకులయ్యారు. గ్రామాల అభివృద్ధిపట్ల తగు శ్రద్ధ చూపి రోడ్లు, పాఠశాలలను నెలకొల్పారు.

భూదాన సమితి కన్వీనరుగా నుండి సుమారు లక్ష రూపాయలు విలువ చేయు 8 వందల ఎకరముల భూమిని సేకరించి బీదకుటుంబాలకు పంచుటమే గాక తమస్వగ్రామమైన చౌటుపల్లి లో సొంత ఆస్తినుండి 116 ఎకరముల మెట్టభూమిని హరిజనులకు పంచిపెట్టి భూదాన ఉద్యమమునకు మార్గదర్శకులైనారు.

1945వ సంవత్సరములో, ఆంధ్ర మహాసభకు యీజిల్లా అధ్యక్షులుగా, 1946నుండి 1950వరకుజిల్లా కాంగ్రెస్ సంఘ అధ్యక్షులుగా, 1950లో నిజామాబాదులో జరిగిన అఖిల హైదరాబాదు రెండవసంస్థాన కాంగ్రెసుసభకు ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా, నిజామాబాదు జిల్లాపరిషత్తుకు మొదటి అధ్యక్షులుగా, భారత్ సేవక్ సమాజ నిర్వాహకులుగా ఆంధ్ర పదేశ్ శాసన మండలి సభ్యులుగా యెనుకొనిది ఈ జిల్లావాసుల అభివృద్ధికి అమోఘమైన కృషి సల్పియున్నారు.

1956లో నిజామాబాదులో జరిగిన రాష్ట్రీయ అఖిల భారత సేవక్ సమాజ సార్వజన్య వార్షికోత్సవమునకు ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా వ్యవహరించి, ఉత్సవాన్ని అయోధ్యపదముగా నిర్వహించారు. ఈ సమావేశములోనే నవభారత నిర్మాణకర్తగు పండిత జవహర్ లాల్ నెహ్రూగారు ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల విలీనీకరణతో కూడిన ఆంధ్ర ప్రజా రాష్ట్ర స్థాపన నిర్ణయాన్ని ప్రకటించారు

"పుస్తకాలు చదవండి, అహా, కొనండి"

హాలెండ్‌లో పుస్తక ప్రచార సంఘం వారి దీక్ష

హాలెండులో పిల్లల పుస్తకాలకు విశేష ప్రాముఖ్యమివ్వబడుతుంది. హాలెండు జనాభా ఒకకోటీ, పదిహేను లక్షలు, వీరందరికీ చదవనువచ్చు, కాని నాలుగోవంతుమాత్రం చదవనేచదవరు. అంటే పుస్తకాలు చదవరు. వారిని గూడా పుస్తకాలు చదివించటమేగాకుండా పుస్తకాలు కొనేట్లు గూడా చేయటానికి పుస్తక ప్రచారసంఘంవారు కంకణంకట్టుకున్నారు.

డచ్ ప్రజలందరికీ చదవనువచ్చయ్యా బాబూ, నిరక్షరాస్యత హాలెండులో, రెండుదశాబ్దాలక్రితమే నిర్మూలించబడింది. అయితే అదేం కర్మో, జనాభాలో నాల్గోవంతు చదవనే చదవరు, ఎవరైనా చదవగలరు. కాని ప్రతి ఒక్కరూ చదవరు అదేమరి. హాలెండులో పుస్తక ప్రచారంకోసం నియమింపబడిన "కమిషను" సభ్యులకు సమస్యయింది. అందుకే ఇంకా ఆకమిషను సజీవంగాఉంది. ప్రతిఒక్కరూ చదువుతూనే ఉంటే, పుస్తకఅవసరాల్ని గూర్చి ప్రచారమూ అక్కర్లేదు. ప్రదర్శనలతోనూ నిమిత్తం లేదు.

ఈ పుస్తకప్రచారసంఘంవాళ్ళన్నారే, వాళ్ళనినాదం ఏమంటే, ఒకప్పుడు "పుస్తకాలు చదవండి" అని; కాని నిన్న, ఇవాళ అనినాదం కాస్తా, "పుస్తకాలు కొనండి"గా మారిపోయింది. అందుకు "పుస్తకాల వారం" అని ఇదివరలో పెద్దవాళ్ళ కోసం ఏర్పాటు చేసేవాళ్ళు, ఇటీవల "పిల్లల పుస్తకాల వారం" గూడా ఒకటి తలెత్తింది. పిల్లలు రంగురంగుల బొమ్మలతో నిండిన పుస్తకాలుచూసిముచ్చటపడుతారు. అనికావాలని ఆరాటపడుతారు, కాని కొనటం దగ్గరకొచ్చేసరికి, పెద్దవాళ్ళ కంటే పిల్లల దగ్గర డబ్బులేముంటాయ్ కనుక పెద్దలిస్తేనేగా పిల్లలకు డబ్బు! అందుకని పుస్తకాలు కొనండి అనే నినాదం ముఖ్యంగా తల్లిదండ్రులకు, అత్తమామలకు, అమ్మమ్మలకు, తాతయ్యలకు వర్తిస్తుంది.

హాలెండులో ప్రతి సంవత్సరం ప్రచురితమయ్యే పేలాది పుస్తకాలలో 10శాతం పిల్లలకోసం ప్రత్యేకంగా తయారు చేయబడినవి. 1965 లో ప్రచురితమైన 10 లక్షల పుస్తకాల్లో 10.0 శాతం పిల్లల పుస్తకాలు, ఐరోపా ఖండంలో పిల్లల పుస్తకాలు ప్రచురించటంలో హాలెండుదే పైచెయ్య. 1964 లో హాలెండు కుటుంబాలు పుస్తకాల కోసం 7 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగింది. వీటిలో వారు కొన్న పుస్తకాలవిలువకోటియాభై వేల రూపాయలకు సైగా ఉంది. అయితే ఒకమాట చెప్పాలి. పెద్దల పుస్తకాల కంటే పిల్లల పుస్తకాలు నగటున కొంచెం ఎక్కువధర కలిగి ఉంటాయి. పిల్లల్ని ఆకర్షించడానికి, పిల్లల చేతులలో మనటానికి, మంచి దళసరిజాగితం, పంచవర్ణచిత్రాలు, మంచి అట్టమరీ, వెల అధికమైనా, ఫలము అత్యధికమేగా!

పిమాన ప్రమాదాల కారణంగా ప్రమాద భీమా జాస్తి

న్యూఢిల్లీ, మార్చి 27 (యు. పి. యస్) ఇటీవల విమాన ప్రమాదాలు ఎక్కువవటంతో, ప్రయాణీకుల్లో అధికశాతం విమానయానానికి ముందు "ప్రమాద భీమా పాలసీ"లను పుచ్చుకోటం అవుతున్నదని అధికారవర్గాలు తెలుపుతున్నాయి.

6వ సంయుక్త వారం



దీపక్ - హైదరాబాద్ 2 3 3

విద్యుత్తు కొరతవల్ల దీపక్‌లో నేటినుండి బుధవారం వరకు 2 ఆటలు: 5-45, 9-30

అజంతా - నిజాంబాద్

వర్షిరోజా 3 ఆటలు: 2-00, 5-45, 9-30

మరియు శ్రీ నివాస్ - వరంగల్

6వ సంయుక్త వారం

కల్పనాలోకం:

"కాజల్"

(రూస్టుమన్ కలర్)

తారలు: రాజకుమార్, మీనాకుమారి, ధర్మేంద్ర, పద్మిని, బైలేకుమార్, దుర్గాఖోటె, జానకిదాస్, తిలక్, ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి

దర్శకత్వం: లక్ష్మీమహేశ్వరి

సంగీతం: రవి

పాటలు: సాహిర్

లిబర్టీ హైదరాబాద్ | ప్రకాష్ హైదరాబాద్ | నటరాజ్ నిజాంబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

కాంప్లిమెంటరీలు పూర్తిగా రద్దు చేయబడినవి.

—హేమ థియేటర్స్ ఎక్స్ఛేంజి (బెంగుళూర్) వనలక్ష్మి పిక్చర్స్ ద్వారా విడుదల

Edited printed and published by B. Narotham Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.)

నిజాంబాదు పంచాయత్ సమితిలోని చిలకలు గ్రామములో 24 వ తేదీన రాష్ట్ర పశుసంగోష్ఠి యంత్రము యూనిటికు అర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవము జరిపారు.

ఆలవాడు హన్మంతుడు రామభక్తగణమునకు జయకరుడై శ్రీరామ సందేశమును, అపార సాగరమును లంఘించి, సీతా సాధ్విశంధించి దేశ కళ్యాణమునకు ఉపకరించిన విధముగా వీరు యీనాడు అదే నామధేయముతో స్వతంత్రాభిలాషులకు జయకత్వము వహించి, అందుండెడి రాజకీయ దుర్వృత్తములను అధిగమించి, స్వాతంత్ర్య సందేశమును, ఇటు ప్రజలకును, అటు ప్రభుత్వమునకును అందించెడి అదృష్టము వీరికే కలిగినది.

....

మహారాష్ట్రలో కాంగ్రెసునుప్రతిఘటించడానికి యునైటెడ్ ఫ్రంట్

నాగపూరు, మార్చి 27

జరుగనున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించటానికిగాను ఆలగామ్ జిల్లాలోని సంయుక్త సోషలిస్టు పార్టీ, పెజంట్స్ అండ్ వర్కర్సు పార్టీ, కమ్యూనిస్టు, రిపబ్లికన్ పార్టీలు బాల్ ఠాక్రేస్ పార్టీలు కలసి యునైటెడ్ ఫ్రంటుగా ఏర్పడటానికి నిశ్చయించాయి. వీరు రాష్ట్ర అసెంబ్లీ 12 స్థానాలకు, 2 పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్‌తో పోటీచేస్తారు.

ఎన్నికల ప్రచారముగా, ప్రజోపయోగమైన సమస్యలకు ప్రాధాన్యమిస్తూ, కాంగ్రెసుకు వ్యతిరేకముగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించటానికి జిల్లాలోని ప్రతిపక్షవర్గాలునిశ్చయించినట్లు తెలుస్తున్నది.

(యు.పి.యస్.)

మహారాష్ట్రలో కాంగ్రెసునుప్రతిఘటించడానికి యునైటెడ్ ఫ్రంట్

నాగపూరు, మార్చి 27

జరుగనున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించటానికిగాను ఆలగామ్ జిల్లాలోని సంయుక్త సోషలిస్టు పార్టీ, పెజంట్స్ అండ్ వర్కర్సు పార్టీ, కమ్యూనిస్టు, రిపబ్లికన్ పార్టీలు బాల్ ఠాక్రేస్ పార్టీలు కలసి యునైటెడ్ ఫ్రంటుగా ఏర్పడటానికి నిశ్చయించాయి. వీరు రాష్ట్ర అసెంబ్లీ 12 స్థానాలకు, 2 పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్‌తో పోటీచేస్తారు.

ఎన్నికల ప్రచారముగా, ప్రజోపయోగమైన సమస్యలకు ప్రాధాన్యమిస్తూ, కాంగ్రెసుకు వ్యతిరేకముగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించటానికి జిల్లాలోని ప్రతిపక్షవర్గాలునిశ్చయించినట్లు తెలుస్తున్నది.

(యు.పి.యస్.)

లేఖావళి

కల్వకుర్తి పోలీసుల దౌర్జన్యం: సహాయార్థం ఒక యువకుని విజ్ఞప్తి

అయ్యా!

మా నాన్నగారు శ్రీ అవుసల అంగయ్య, శ్రీ బి. మోహనరెడ్డి అనే వ్యక్తి కేసు విచారణలో సాక్ష్యమివ్వడానికి 15 మార్చిన కల్వకుర్తికి వెళ్లారు. ఆయనను కోర్టుకు పోకూడదుగా పోలీసులు శ్రీ సత్తార్ (నెం. 743) శ్రీ బాలయ్య (నెం. 689) లు అమన్‌గల్ పోలీసు స్టేషన్ నకి ఇన్స్పెక్టరు, సర్కిల్ ఇన్స్పెక్టర్ల ఆజ్ఞతో బలవంతంగా ఎత్తుక వెళ్ళారు. అమన్‌గల్ పోలీసు స్టేషన్‌లో మూడు రోజులపాటు వుంచినారు. ఆ తర్వాత అయనను ఎక్కడదాచారో యేమీ తెలియదు.

మా తండ్రిని ఎందుకు తీసుకు వెళ్ళారో కూడా అర్థం కావడంలేదు. నేను మా నాన్నగారి అచూకీ గురించి కోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నాను. ఇన్స్పెక్టరు జనరల్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేశాను.

12 రోజుల తర్వాత కూడా మా తండ్రి కనపడనందున ఆయన యోగక్షేమం గురించి మాకు భయముగా వున్నది. ఈ విషయములో ప్రభుత్వాధికారులు దర్యాప్తు జరిపి నాకు సహాయం చేయవలసిందని ప్రార్థించుచున్నాను.

తేది 28-3-66 ఇట్లు

అవుసల అంజయ్య

గ్రామం: చల్లపల్లి

తా: కల్వకుర్తి

ఆంధ్రప్రదేశ్‌లో వాల్మీకి-బోయ కులస్థులకు విజ్ఞప్తి

అయ్యా!

గుంటూరుజిల్లా వాల్మీకి సంఘ మహాసభతోపాటు రాష్ట్ర వాల్మీకి మహాసభకు కూడా మార్చి నెలలో గుంటూరులో జరుపదలచుకొని కేంద్ర మంత్రులయిన శ్రీ కొత్త రఘురామయ్యగారిని, శ్రీ చామోదరం సంజీవయ్యగారిని రాష్ట్ర మంత్రిగారయిన శ్రీమతి టి ఎస్. సదాలక్ష్మిగారిని మహాసభలకు ఆహ్వానించియుంటిమి. పార్లమెంటు సభలు, శాసన సభలు జరుగుచున్న కారణమునమార్చి నెలలో వీరు వచ్చుటకు వీలుకాలేదు. వీరితోపాటు ఏప్రిల్ నెలలో సభలు జరుగును. ఈలోగా కార్యకర్తలు పత్యేకముగా చేర్చి చందాలను, విరాళములను వెంటనే కార్యదర్శి పేర పంపవలెనని కోరుచున్నాము. 30 మంది సభ్యులనుచేర్చి 30 రూపాయలు చందా పంపిన వారు కార్యకర్తలగుదురు. 5 రూపాయలు విరాళమిచ్చిన వారు ఆహ్వానసంఘ సభ్యులగుదురు రెండు రూపాయలు చందాపంపిన వారు మహాసభకు ప్రతినిధులగుదురు రూపాయచందా చెల్లించినవారు సంఘ సభ్యులగుదురు. సాధారణ సంఘ సభ్యులెల్లరు మహాసభకు హాజరై చర్చలలో పాల్గొనవచ్చును.

మహాసభలో ప్రవేశపెట్టదలచుకొన్న తీర్మానములను ఏప్రిల్ 10వ తేదీలోగా కార్యదర్శికి పంపవలెను. ఎక్కువ మంది సభ్యులు మహాసభకు విచ్చేయునటుల ప్రయత్నింపవలెను. కార్యకర్తలను జిల్లా-తాలూకా సంఘములవారిని మరిమరి ప్రార్థించుచున్నాము

ఇట్లు

కరణెపాపయ్య

అధ్యక్షుడు

బి. విద్యాసాగర్

పట్లకొండ రంగయ్య

కార్యదర్శి

పిరంగిపురము

గుంటూరు జిల్లా.

బెడమ్‌పేట దేవాలయంలో పోలీసుపటేలు దౌర్జన్యం

అయ్యా!

బెడమ్‌పేట గ్రామములోగల శ్రీ రామచయ్యస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరము పాల్గుణశుద్ధ పంచమినుండి మూడు దినములవరకు స్వామివారి ఉత్సవం వాస్తవంతఖర్చుతో జరుపుచున్నాము. వాలుగైదు సంవత్సరములవరకు గ్రామమందు గల దుంశగులు కొందరికలిసి ఉత్సవములు భగ్నమొనరించుచూ స్వామి వారికి సమర్పించిన ధనమును, వస్తువులను అపహరించుచుండిరి. ఈ సంవత్సరము మా గ్రామ పోలీసుపటేలు నివశర జన్నయ కొహిరుపాల్కగిరిజా వారు గారలు మరికొందరు ధర్మపేటలో వారి అనుమతిలేనిదే ఉత్సవమునకు వచ్చు భక్తులనందరి అన్యాయముగా జాగరపీదులనిచ్చి ధర్మము గడించిరి. అటుపిమ్మట స్వామివారి గల్లాసుకూడా దొంగ అనుమతి పత్రమును చూపి తమ కొనిరి. జాతర సమయమునందు వీరు చేయు దుండగములు మరింత మిక్కుటముగానున్నవి వీరివలన భక్తులకు అనేక కష్టనష్టములు కలుగుచున్నవి. కనుక ప్రభుత్వము వారికి విషయమును గురించి కడు శ్రద్ధతో పరిశీలించి వీరి దుండగములు నిరోధించి భక్తులకెట్టి కష్టములు కలుగకుండా చూడవలసిగా దనియు ఇట్టి దుర్వర్తనులు గావించు వీరిపై తగిన తర్యలను తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు

తేడంపేట దేవాలయం పూజారి

డి. నాగయ్య (కోహిర్)

వ్యవసాయ విజ్ఞానం

పొలాన్ని పరీక్షించి దిగుబడి రెట్టించారు!

గత సంవత్సరము మధ్యప్రదేశ్ రాయపూరు జిల్లా రైతులు మామూలుకన్న రెట్టింపు వరి దిగుబడి సాధించారు. కారణం?- వారు తమ తమ పొలాలమట్టిని పరీక్ష చేయించి, ఆ పరీక్షలు ఆధారముగా ఎరువులు వేయడమే!

పొలం మట్టి పరీక్షవలన ఒక్కొక్క పొలానికి ఎంతెంత, ఏయే ఎరువులవసరమయిందీ తెలిసింది- అంతకుమునుపు పొలాలు ప్రాంతం అంతటికీ సిఫార్సు చేయబడిన మోతాదులలో వారు ఎరువులు వేసేవారు.

కాని నేడక్కడి రైతుల దిగుబడి, నికరాదాయమూ కూడా రెట్టింపు అయ్యాయి. ఎరువుల మీద, తదితర సదేన పద్ధతుల మీద వారు ఖర్చుచేసే ప్రతి ఒక్క రూపాయకూ ఎనిమిది రూపాయల లాభమున అదనపు ఆదాయము వస్తున్నది.

పొలంమట్టి పరీక్ష ధర్మమా అని కొన్ని పొలాలకు ఇదివరకటికన్న తక్కువ ఎరువులే సరిపోతున్నాయి. అంటే ఎరువుల ఖర్చు తగ్గిందన్న మాట!

ఎరువులు వేయడానికి ఒక సాధనం

అధికము ఎరువులు వేయడానికి వాడదగిన సాధనము ఒక డ్రాని ధాన్యార్ (మైసూరు) వ్యవసాయ కళాశాలవారు రూపొందించారు- దీని ధర 80 రూపాయలు మాత్రమే-

దీనిని నవిత్తనాల గొర్రు కలుపుతగిలించి ఒక జత ఎద్దులచే లాగించవచ్చును- వరుసలలో పండించేపైర్లకూ మిశ్రమ పైర్లకూ, తక్కువ కాలపు పైర్లకూ ఎరువులు వేయడానికి ఈసాధనము పనికి వస్తుంది-

విత్తనాల వరుసనుంచి కాసలనీ సంత దూరములో కాసలనీ లోతున ఎరువునంతటినీ సమానముగా వేస్తుంది పొదవము- కాని విత్తనాల వరుసకు రెండంగుళాల దూరానే రెండంగుళాల లోతున ఎరువులవేస్తే ఉత్తమఫలితాలు లభిస్తాయని ప్రయోగాలు తెలుపుతున్నాయి

ఈ పొదవాన్ని ఏ గ్రామములో నయినా గాల్వనైజ్డ్ బరక్ (జి. ఐ.) గొట్టాలను, తెక్కలనూ ఉపయోగించి తయారు చేయవచ్చును- పని ముగిసిన తర్వాత దీనిని మడిచి సులభముగా ఎక్కడికయినా తీసుకుపోవచ్చును-

పెరిగిన తెగులునుండి అరటిని కాపాడండి

అరటిచెట్లకు ఒకసారి గనుక పెరిగిన తెగులు తగిలితే ఇక వాటినిరక్షించడము అసాధ్యము- కనుక తెగులు రాకుండా రైతులు జాగ్రత్త పడాలి-

ఇది తగిలిన చెట్టు ఆకులమీద వివిధ పరిమాణాలలో ముదురాకు పత్రపచ్చలూ గీతలూ మొదట కన్పడ

పత్రికా సంపాదకులకు విజ్ఞప్తి

ఈ పత్రికలో ప్రచురితమయ్యే వ్యవసాయ విజ్ఞానం శీర్షికలో ప్రచురితమయ్యే వ్యాసాలు ఎవరివి? అని పాఠకులు అడుగుతున్నారు. ఈ వ్యాసాలు వ్యవసాయ శాస్త్రవేత్తలు రాసినవి. ఈ వ్యాసాలు రాసిన వారు ఎవరు? అని పాఠకులు అడుగుతున్నారు